క్లుప్తంగా

దేవాలయంలో ఏసీపీ పూజలు



నాచారం దేవస్థానంలో పూజలు చేస్తున్న ఏసీపీ రామానుజం

ఏన్కూరు: మండలంలోని నాచారం శ్రీ అద్భుత వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని సత్తుపల్లి ఏసీపీ రామానుజం గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అద్భుత వేంకటేశ్వస్వామి, పద్మావతి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టతను గురించి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు ఎస్సై బాదావత్ రవి పాల్గొన్నారు.

ఆలయానికి సౌండ్ సిస్టమ్ వితరణ



మైక్ సెట్, సౌండ్ బాక్సులు అందిస్తున్న దృశ్యం

వైరారూరల్: మండలంలోని కొండకొడిమలోని శ్రీ కోదండ రామాలయానికి వైరాకు చెందిన వరుణ్, ధరణి రూ.20 వేలు, వైరా వాసవి యూత్ సభ్యులు రూ.25 వేలు, నంబూరి మధు రూ.5,116 మొత్తంగా రూ.50 వేలు విలువ చేసే డిజిటల్ మైక్ సెట్, సౌండ్ బాక్సులను వితరణ అందించారు. ఈ కార్యక్రమంలో బోనాల సాయి నిఖిల్, కొప్పుల వెంకటకృష్ణరావు, బోనాల వీరభద్రరావు, రంగు వెంకటేశ్వరరావు, దొంతెబోయిన నర్సింహారావు, అవినాశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

చింతకాని: మండలంలోని రామకృష్ణాపురానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, మత్స్య సహకార సంఘం గ్రామ మాజీ అధ్యక్షుడు పోతురాజు శ్రీనివాసరావు కాంగ్రెస్‌లో చేరారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను గురువారం ఆయన కలవగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ నాయకులు తిరుపతి గోవిందరావు, తూము అంజయ్య, గాదె రామారావు, తిరుపతి యాదయ్య, కొర్లపాటి అంజి, చిరంజీవి, పిల్లి శ్రీను పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు ప్రారంభం

కల్లూరు రూరల్: కప్పల బంధంలో పంచాయతీ భవన నిర్మాణ పనులు గురువారం ప్రారంభం అయినాయి. ఈ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరుకావడంతో ఆ పనులను గ్రామ సర్పంచ్ నందిగామ ప్రసాద్, ఉపసర్పంచ్ మాధవరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ జేఈ వెంకటేశ్వరరావు, బీఆర్‌ఎస్ నాయకుడు సాంబశివారెడ్డి, వార్డు సభ్యులు, నరేందర్‌రెడ్డి, లలిత, మల్లయ్య, వెంకయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

దీక్షను జయప్రదం చేయండి

పెనుబల్లి: జూలై 1న ఖమ్మంలో జరిగే అనాథ పిల్లల హరిగోస దీక్షను జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు కొలికపోగు వెంకటేశ్వరరావు మాదిగ కోరారు. అనాథల కోసం గురుకుల పాఠశాలల్లో సీట్లు ఇస్తామని గతంలో సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ.. ఖమ్మంలో దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ నాయకులు వెంకటేశ్వరరావు మాదిగ, ప్రసాద్ మాదిగ, ఆంజనేయులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలో చెత్తకాగితాలు ఏరుకొని జీవనం సాగించే కుటుంబాల పిల్లలకు సుధా హెర్బల్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ కొనకళ్ల సుధారాణి గురువారం నోట్ పుస్తకాలు అందించారు. చదువుకునే పిల్లలకు చేయూతనివ్వటం ఆనందంగా ఉందన్నారు. ఈ విద్యార్థులకు గతంలో స్కూల్ బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు అందించినట్లు తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు.

పేదలంతా ఐక్యంగా ఉద్యమించాలి

తల్లాడ: కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం ఖమ్మం జిల్లా నాయకుడు కొండి వెంకటేశ్వర్లు అన్నారు. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గురువారం ఎఐకేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో అవినీతి, పెట్టుబడి దారీ విధానం బాగా పెరిగిందన్నారు. కేంద్రం అవలంభిస్తున్న విధనాలే ఇందుకు కారణమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు రాజారత్నం, రావేలు, పుల్లమ్మ పాల్గొన్నారు.



కల్లూరు: ఈద్గా వద్ద ముస్లింలతో పాటు ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



మధిర: బక్రీద్ శుభాకాంక్షలు చెబుతున్న స్విమ్మర్లు



ఎర్రుపాలెం: మీనవోలులో ప్రార్థనలు చేస్తున ముస్లింలు

భక్తిశ్రద్ధలతో బక్రీద్

ఈద్-అల్-అదా (బక్రీద్) వేడుకలను జిల్లా వ్యాప్తంగా ముస్లింలు భక్తి శ్రద్ధలతో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఈద్గా, మసీదుల్లో నమాజ్ చేశారు. మత గురువులు బకీద్ర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అందరూ సుఖసంతోషాలతో ఉండడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు, నగదు, దుస్తులు దానం చేశారు. - సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లి: ఈద్గాలో ప్రార్థన చేస్తున్న ముస్లింలతో ఎమ్మెల్యే సండ్ర, నాయకులు



ఏన్కూరు: తిమ్మారావుపేట మసీదులో పండగ విశిష్టతను వివరిస్తున్న మత గురువు



సత్తుపల్లి: ఈద్గాలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న డాక్టర్ మట్టా దయానంద్



వైరా: శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్, నాయకులు



పెనుబల్లి: షాదీఖానా వద్ద..



చింతకాని: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



వైరారూరల్: ఖానాపురం ఈద్గాలో నమాజ్ చేస్తున్న ముస్లింలు



ముదిగొండ: ఈద్గాలో ప్రార్థనలు



బోనకల్: ముష్టికుంట్లలోని మసీదులో..



కొణిజర్లలో..

బహిరంగ సభను జయప్రదం చేయాలి



మధిర: కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మల్లు నందిని



ఎర్రుపాలెం: ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మధిర: ఖమ్మంలో జులై 2న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన ర్యాలీని భట్టి సతీమని మల్లు నందిని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి అంబేడ్కర్ సెంటర్, నందిగామ క్రాస్ రోడ్డు, రాయపట్నం సెంటర్, మెయిన్ రోడ్, రైల్వే ఓవర్ బ్రిడ్జి, వైఎస్సార్ చౌరస్తా, ఆర్వీ కాంప్లెక్స్ మీదుగా జిలుగుమాడు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మల్లు భట్టి విక్రమార్కతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఎర్రుపాలెం: పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించే సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మండలంలోని రామన్నపాలెం గ్రామంలో ప్రారంభమై మీనవోలు మీదుగా ఎర్రుపాలెం అక్కడి నుంచి బనిగండ్లపాడు గ్రామానికి చేరుకుంది. ఎర్రుపాలెంలోని అంబేడ్కర్ విగ్రహానికి, బనిగండ్లపాడు గ్రామంలోని మాజీ మంత్రి స్వర్గీయ శీలం సిద్దారెడ్డి విగ్రహాలకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్యవిక్రమాదిత్య, మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు నవీన్‌రెడ్డి, పిచ్చిరెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, ఇస్మాయిల్, జానీబాషా, వెంకటనారాయణ, శ్రీను, బాబురావు, జనార్దన్, వెంకటనర్సయ్య, రాజేష్, వెంకటరెడ్డి, అరవింద్‌రెడ్డి, కృష్ణారావు, రామిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న పగడాల మంజుల

కారేపల్లి: అభివృద్ధి జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆపార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రప్రకాశ్‌లు అన్నారు. గురువారం కారేపల్లిలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన గర్జన బహిరంగ సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే నెల 2న జరిగే జన గర్జన సభకు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ సభకు రాహుల్ గాంధీ ముఖ్య అతిధిగా హాజరవుతారని, దీంతో పాటుగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు, పలువురు ప్రముఖులు రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు సురేందర్ మనియార్, భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, గోపాల్‌నాయక్, పోలగాని శ్రీనివాసరావు, గుండ్ల జగన్నాథం, మండల మహిళా అధ్యక్షురాలు ఛాయాదేవి, ఓంప్రకాశ్ బూబ్, తాడ్వాయి రాములు, సంగు నాగయ్య, పురం గోవర్ధన్, ఇమ్మడి గురుప్రసాద్, శివాజీ, తారాచంద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి

తల్లాడ: బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.సుబ్బారావు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పొన్నం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం తల్లాడలో జరిగిన సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సంపదనంతా కార్పొరేట్లకు దోచిపెడుతుందన్నారు. నిత్యావసరాలను పెంచి సామాన్యులపై అధిక భారం మోపిందని, బీజేపీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. భవిష్యత్‌లో సీపీఎం చేపట్టబోయే ఉద్యమాలల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు తాతా బాస్కర్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ



మాట్లాడుతున్న పొన్నం వెంకటేశ్వరరావు

ఇన్‌చార్జ్ భారతి, మాదినేని రమేష్, సీపీఎం మండల కార్యదర్శి రామలింగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మోహన్‌రావు, కృష్ణయ్య, నన్నే సాహెబ్, ఫకీరమ్మ, మస్తాన్ పాల్గొన్నారు.

బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

ఏన్కూరు: మండలంలో బూత్‌స్థాయిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ విస్తారక్ వేగిభద్రం కోరారు. మండల కేంద్రంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగేశ్వరరావు, రమేష్, రమేష్, ఖాదర్ బాబు, కృష్ణ, ధరగయ్య, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ సమస్యల పరిష్కారానికి కృషి



రామలింగేశ్వరరావుకి వినతిపత్రాన్ని అందజేస్తున్న విద్యార్థినులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం బీజేపీ ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జ్ నంబూరి రామలింగేశ్వరరావు సందర్శించారు. విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు హాస్టల్ సమస్యలపై అందించిన వినతిపత్రాన్ని గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆచంట నాగస్వామి, జిల్లా కార్యదర్శి సుదర్శన మిశ్రా, సతీష్, హనుమంతురావు పాల్గొన్నారు.

బీజేపీదే అధికారం



వైరారూరల్: మాట్లాడుతున్న బీపీ నాయక్

వైరారూరల్: రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ కన్వీనర్ బీపీ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని గొల్లపూడి గ్రామంలో నిర్వహించిన బూత్ సమ్మేళన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే వారం రోజుల వ్యవధిలో బూత్ సమ్మేళనాల ఏర్పాట్లు, చేయాల్సిన పనులను వివరించారు. కార్యక్రమంలో కోసూరి గోపాలకృష్ణ, పాపారావు, దోసపాటి కల్యాణ్, గుత్తా నాగేంద్రబాబు, వీసం వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



వైరా: కోదండ రామాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్

తొలి ఏకాదశి పూజలు

మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు గురువారం తొలి ఏకాదశి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. భక్తులు ఉదయాన్నే తలస్నానాలు ఆచరించి సమీపంలోని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. స్వామివార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తొలి ఏకాదశి ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో ఏకనామ భజన కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



మధిర: పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చింతకాని: బస్వాపురం శివాలయంలో..



తల్లాడ: వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకనామం భజనలో భక్తులు



ఎర్రుపాలెం: వెంకటాపురంలో శ్రీరామ సంకీర్తన చేస్తున్న భక్తులు



పెనుబల్లి: శ్రీరాములోరి ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు



కల్లూరు: ఏకనామ సంకీర్తన చేస్తున్న భక్తులు



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి రామాలయంలో..

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

బోనకల్: మండలంలోని సహకార సంఘం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. బానోత్ గణేష్ జ్ఞాపకార్థం తానా, గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఎస్సై సాయికుమార్ ప్రారంభించారు. శిబిరంలో 250 మంది రోగులకు పలు రోగాలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బానోత్ కొండా, వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టర్ సంజీవరావు, గ్రేస్ కేన్సర్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రసాద్, ఎర్నెస్ట్ పాల్, సహకార సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ రమేష్, పలు పార్టీల నాయకులు శ్రీనివాసరావు, దుర్గారావు, సత్యనారాయణ, శ్రీను, నాగేశ్వరరావు, నాగయ్య పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై సాయికుమార్

సంభానిని కలిసిన పొంగులేటి వర్గీయులు

కల్లూరురూరల్: మండలంలోని రామకృష్ణాపురంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌ను తన క్యాంప్ కార్యాలయంలో గురువారం పొంగులేటి వర్గీయులు కొండూరు సుధాకర్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబులు కలిశారు. ఈ సందర్భంగా సంభాని మాట్లాడుతూ.. 2న ఖమ్మంలో జరిగే భహిరంగ సభను విజయవంతం చేయాలని, దీనికి అందరం కలిసి ఐక్యమత్యంగా ముందుకు సాగాలన్నారు. సంభానిని కలిసిన వారిలో సత్తుపల్లి నియోజకవర్గంలోని పీసీసీ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐదు మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సాయిచంద్ మృతి తీరని లోటు

కొణిజర్ల: మలి విడత తెలంగాణ ఉద్యమకారుడు, జానపద గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతి పట్ల తెలంగాణ కళాకారుల సంఘం తీవ్ర సంతాపం ప్రకటించారు. కొణిజర్లలో జానపద గాయకులు కాల్వకట్ల జాన్, మాచర్ల కృష్ణ, నకిరికంటి వెంకటేశ్వర్లు, డప్పు లక్ష్మణ్, మాచర్ల నరేష్, ముత్తమాల రాజు తదితర కళాకారులు సాయిచంద్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఆయన మృతి తెలంగాణ కళాకారుల కుటుంబానికి తీరని లోటన్నారు.

సత్యం మృతికి నివాళి

తల్లాడ: సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి సత్యంకు గురువారం పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని బిల్లుపాడు గ్రామంలో సత్యం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన దశ దిన కర్మ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సంభాని చంద్రశేఖర్, మట్టా దయానంద్, కొండూరి సుధాకర్, మాజీ డీసీసీబీ చైర్మన్ విజయ్‌బాబు, కృష్ణమూర్తి, కృష్ణయ్య, సీతారామయ్య, మురళి, వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, సుదాకర్, నరసింహారావు, రఘుపతిరెడ్డి, కాంతారెడ్డి, లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

బోనకల్: ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి రాంబాబు తెలిపారు. గురువారం బోనకల్‌లో యూటీఎఫ్ మండల ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను తాత్కాలిక ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని, పాఠశాలల్లో పారిశుద్ధ్యం కోసం సర్వీస్ పర్సన్లను నియమించాలని తెలిపారు. మన ఊరు – మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రీతమ్, రామకృష్ణ, కోశాధికారి రమేష్, జిల్లా నాయకులు బాబు, ఉపాధ్యక్షురాలు సౌభాగ్యలక్ష్మి, రాణి, గోపాలరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి రాంబాబు